తేదీ: 29 FEB 2012




## యానాంలో డ్రైనేజి అస్థవ్యస్థం

**యానాం, కెఎన్ఎన్ :** యానాం పట్నంలో డ్రైనేజి పరిస్థితి అస్థవ్యస్థంగా తయారైంది. పరిశుభ్రతకు మారుపేరుగా నిలిచిన యానాంలో గత కొన్ని రోజులుగా డ్రైనేజిలను బాగుచేయకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. విష్ణాలయం వీధి, గోపాల్‌నగర్, గాంధీనగర్, జిక్రియానగర్, అంబేద్కర్‌నగర్, వెంకటేసగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ డ్రైనేజి నిలిచిపోవడంతో ఆ ప్రాంతాల్లో దుర్వాసనతో పాటు దోమలు కూడా ప్రభలిపోతున్నాయి. యానాం మున్సిప్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డ్రైనేజి వ్యవస్థ అధ్వానంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా పారిశుధ్య సిబ్బంది మేల్కొని డ్రైనేజిలను శుభ్రపర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## యానాం పరిరక్షణ సమితి పుదుచ్చేరి పయనం

**యానాం, కెఎన్ఎన్ :** ఎక్స్‌ప్రెషన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డా మధ్యంశెట్టి జియ్యన్న నేతృత్వంలో యానాం పరిరక్షణ సమితి సభ్యుల బృందం మంగళవారం పుదుచ్చేరి పయనమయ్యారు. యానాంలో గతనెల 27న జరిగిన సంఘటనలపై సిబిఐ విచారణ నిర్వహించాలని కోరడానికి 20మంది సభ్యుల బృందం పయనమయ్యారు. పోలీసు కాల్పుల్లో గాయపడిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, రీజెన్సీ కార్మిక సంఘం నేత మచ్చా మురళీమోహన్ మృతి కేసు, రీజెన్సీ వైస్ ఛైర్మన్ కెసి చంద్రశేఖర్ హత్యలకు సంబంధించి సిబిఐ విచారణ నిర్వహించాలని కోరనున్నట్లు డా జియ్యన్న తెలిపారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డా ఇక్బాల్‌సింగ్, ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం సత్యవతి, పుదుచ్చేరి ఐజిపి జెకె శర్మలను కలిసి వినతిపత్రాలన సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో మాజీ ఎమ్మెల్యే వెలగా రాజేశ్వరరావు, జనమిత్ర గౌరవ సంపాదకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి, చీకట్ల ఆదినారాయణ తదితరులున్నారు.

## సత్యనారాయణకు పదోన్నతి

**యానాం, కెఎన్ఎన్ :** యానాం కో ఆపరేటివ్ స్టోర్స్‌లో సీనియర్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న ధూళిపూడి సత్యనారాయణకు కో ఆపరేటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు పుదుచ్చేరిలో విధుల్లో చేరడానికి ఆయన బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా సత్యనారాయణను కో ఆపరేటివ్ స్టోర్స్ సిబ్బంది, పాలకవర్గం అభినందించారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**యానాం, కెఎన్ఎన్ :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని యానాంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యానాం పబ్లిక్ స్కూల్లో సివి రామన్ జీవిత విశేషాలపై క్విజ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ పోటీల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థిని, ఐశ్వర్య, ఏడవ తరగతి విద్యార్థి డి కిశోర్ ఆధ్వర్యంలోని టీమ్‌లు విజేతలుగా నిలిచినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు కామిశెట్టి సావిత్రి ఆండాలు తెలిపారు. యానాం విద్యాశాఖ నిర్వహించిన వివిధ పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని ఎం కావ్య, 5వ తరగతి విద్యార్థిని ఎ మానస, 7వ తరగతి విద్యార్థిని, ఎ కీర్తన బహుమతులు అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను స్కూల్ ప్రతినిధి ఆనాల వీరభద్రరావు, చింతా వెంకటరామయ్య, మహేశ్వరి, పెసల తాతబ్బాయి తదితరులు అభినందించారు.

## ఘనంగా టైలర్స్‌డే

**యానాం, కెఎన్ఎన్ :** యానాంలో టైలర్స్‌డేను దర్జీలు ఘనంగా జరుపుకున్నారు. యానాంలోని వివిధ ప్రాంతాల్లో దర్జీలు వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా దర్జీల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడాలని ప్రజాప్రతినిధులు తమకండగా నిలవాలని దర్జీలు కోరారు.

తేది :: 29 FEB 2012

# యానాం సమాచారం

## బాధితులకు బియ్యం పంపిణీ

**యానాం, మేజర్‌న్యూస్‌:** కాట్రేనికోన మండల పరిధి పల్లం గ్రామంలో సోమవారం జరిగిన ఘోర అగ్నిప్రమాద బాధితులకు 250 క్వింటాళ్ల బియ్యాన్ని యానాం అగ్నికుల క్షత్రియ సేవా సంఘం పంపిణీ చేసింది. మంగళవారం ఉదయం యానాం ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు వెయ్యి మంది అగ్నిబాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశామని అగ్నికుల క్షత్రియ సేవా సంఘం అధ్యక్షుడు పినపోతు సూర్యనారాయణ తెలిపారు. జరిగిన సంఘటనలో సుమారు వెయ్యి కుటుంబాలకు చెందిన 3వేల మంది మత్స్యకారులకు చెందిన గృహాలు, సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతికావడం వల్ల నీడ, తినడానికి తిండి, కట్టడానికి బట్టతో పాటు వేటాడే వలలు, వాటికి సంబంధించిన సామాగ్రి మంటల్లో బూడిదకావడంతో రోడ్డున పడ్డారని వీరిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా సూర్యవాహన ఉత్సవాలు

**యానాం, మేజర్‌న్యూస్‌:** భూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా సూర్యవాహన ఉత్సవ దారులు కామిశెట్టి వేణుగోపాలనాయుడు కుమారులచే ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉత్సవదారులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి ఆలయ అర్చకులచే విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం హంసవాహనంపై స్వామివారిని అలంకరించి మేళతాళాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ యానాం పురవీధుల్లో హంస వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవదారులు, ఆలయ సముదాయ కమిటీ అధ్యక్షులు కాపగంటి ఉమాశంకర్, కాదా వెంకటేశ్వర్రావు, కొప్పనాటి సుబ్బారావు, గంధం శంకర్రావు, బుంగా బలరాం, తుపాకుల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## బాడీబిల్డింగ్ విజేతలను అభినందించిన 'పెండెం'

**యానాం, మేజర్‌న్యూస్‌:** ఇటీవల కాకినాడలో నిర్వహించిన బాడీబిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనపర్చిన క్రీడాకారులను యానాం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అధారిటీ అధ్యక్షుడు పెండెం సూర్యప్రకాష్ అభినందించారు. ఈ పోటీలకు యానాం నుండి నలుగురు క్రీడాకారులు పాల్గొనగా 75 కిలోల విభాగంలో కూనపురెడ్డి మురళీ తృతీయ స్థానం సాధించగా, యాళ్ల ప్రభాకర్, సంపత్ లోవరాజు, పెమ్మాడ నర్సింహరావు తమ ప్రతిభను చాటారని సూర్యప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ నేడు బదిలీ అయిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ఎం రవిచంద్రను అధారిటీ తరుపున స్థానిక ఇండోర్ స్టేడియంలో సన్మానించనున్నామని ఆయన తెలిపారు.

## వ్యాసరచన పోటీల్లో 'వివేకానంద' ప్రతిభ

**యానాం, మేజర్‌న్యూస్‌:** కాకినాడకు చెందిన రామచంద్రమిషన్ ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనపర్చినట్టు స్కూల్ కరస్పాండెంట్ ఎస్‌కెఆర్‌సి వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో హిందీ విభాగంలో పి అలేఖ్య, తెలుగు విభాగంలో బిఎస్‌డి భారతిలు ప్రథమ బహుమతులు సాధించారన్నారు. అలాగే ఇంగ్లీషు విభాగంలో మహాలక్ష్మి ద్వితీయ బహుమతి సాధించినట్టు తెలిపారు.

2 9 FEB 2012



చంద్రశేఖర్‌కు నివాళులర్పిస్తున్న భార్య రాజేశ్వరి, జీయన్ నాయుడు, మల్లాడి

# రిజెన్సీ పరిశ్రమ తిరిగి తెరవాలి

## జీయన్ నాయుడును కలిసిన యానాం నాయకులు

యానాం, ఫిబ్రవరి 28 (ఆన్‌లైన్): రీజెన్సీ విధ్వంసకర సంఘటనలో కోలుకోని విధంగా ఎంతగానో నష్టపోయిన రీజెన్సీ పరిశ్రమల యాజమాన్యం యానాంను దృష్టిలో ఉంచుకొని రీజెన్సీ పరిశ్రమలను తిరిగి తెరిచేవిధంగా చర్యలు తీసుకోవాలని యానాం నాయకులు సోమవారం రీజెన్సీ యాజమాన్యాన్ని కోరారు. యానాం ప్రజల తరుపున చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని విచారాన్ని, సంతాపాన్ని స్వయంగా తెలియజేసేందుకు, రీజెన్సీ పరిశ్రమలను తిరిగి తెరచి అందరిని ఆదుకోవాలని కోరడానికి ప్రత్యేకంగా వెళ్ళిన మల్లాడి కృష్ణారావు సారథ్యంలోని నాయకులు రీజెన్సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ డా. జియన్ నాయుడు తదితరలు కలిసి ఆయా అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేసి కోరడం జరిగింది. డా. జియన్ నాయుడు, డా.సరోజినీ నాయుడు, సత్యేంద్ర ప్రసాద్, బిందునాయుడు, రాజేశ్వరిలను బృందం సభ్యులు కలిశారు.



## సూర్యప్రభ వాహనంపై ఊరేగిన యానాం వెంకన్న

**యానాం:** యానాం భూసమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారు మంగళవారం సూర్యప్రభ వాహనంపై ఊరేగారు. ఉదయం ఆలయంలో స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం కామిశెట్టి వేణుగోపాలరావునాయుడు, కుమారులు ఉత్సవదారులుగా ఉన్న సూర్యవాహనంపై స్వామిని పురవీధుల్లో ఊరేగించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్ పాల్గొన్నారు.

29 FEB 2012



యానాంలో సినిమా షూటింగ్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

## కలకలం రేపిన సినీ సన్నివేశ చిత్రీకరణ

**యానాం, న్యూస్‌టుడే:** యానాం పట్టణంలో తెలుగు దర్శకుడు గోసంగి సుబ్బారావు ఆధ్వర్యంలో జరుగుతున్న భోజ్‌పూరీ 3 భాషాచిత్రం షూటింగ్‌కు సంబంధించి ఒక సన్నివేశ చిత్రీకరణ మంగళవారం స్థానికంగా కలకలం రేపింది. కార్మికులు, ఆందోళనకారుల విధ్వంసంతో ఇప్పటికే తల బొప్పి కట్టి ఉన్న యానాంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన జరిగినా అందరూ ఉలిక్కిపడుతున్నారు. దీనికితోడు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెను మంగళవారం నిర్వహించాయి. ఇదే సమయంలో స్థానిక గాంధీపార్కు సెంటర్లో నడిరోడ్డుపై కర్రలతో చితిని పేర్చి సన్నివేశాన్ని చిత్రీకరణకు చిత్ర యూనిట్ ఏర్పాట్లు చేసింది. కర్రలతో పేర్చిన చితిని కార్మికులు చేస్తున్న నిరసనగా కొందరు భావించగా మరికొందరు ఏదో జరగరానిది జరుగుతోందని భావించి ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం యానాం పోలీసులకు వరకు వెళ్లింది. దీనితో యానాం ఇన్‌ఛార్జి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండా వెంకటేశ్వరరావు, ఎస్సై పువ్వల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో పోలీసులు షూటింగ్‌ను అడ్డుకుని వేరే చోటికి తరలించాలని సూచించారు.

# యానాం సమాచారం

## ధూళిపూడికి పదోన్నతి

యానాం సహకార శాఖలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న సీనియర్ ఇన్‌స్పెక్టర్ ధూళిపూడి సత్యన్నారాయణకు కోపరేటివ్ అధికారిగా పదోన్నతి లభించింది. పుదుచ్చేరికి బదిలీ చేస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేయడంతో విధులలో చేరేందుకు మంగళవారం ఆయన బయల్దేరి వెళ్లారు.

## యానాంలో 144 సెక్షన్ ఎత్తివేత

యానాంలో గత జనవరి 27న చోటు చేసుకున్న విధ్వంసం ఘటనల నేపథ్యంలో విధించిన 144 సెక్షన్ ఆంక్షలు ఎత్తివేస్తూ పుదుచ్చేరి కలెక్టర్ ఎస్.బి.దీపక్‌కుమార్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

## పుదుచ్చేరికి యానాం ప్రతినిధుల బృందం పయనం

యానాం ప్రాంతానికి చెందిన కాంగ్రెసేతర ప్రముఖుల బృందం మంగళవారం పుదుచ్చేరికి పయనమయ్యింది. యానాంలో జరిగిన రీజెన్సీ ఘటన నేపథ్యంలో కొందరిపై నమోదైన అక్రమ కేసులు అక్రమ లాకౌట్ తదితర అంశాలపై పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.సత్యవతి, తదితర ప్రముఖులను కలిసేందుకు వీరు బయల్దేరారు. మాజీ ఎమ్మెల్యే వెలగా రాజేశ్వరరావు, ఎక్స్‌ప్రెషరన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మద్దింశెట్టి జియ్యన్న, పొనుగుమట్ల విష్ణుమూర్తి, ఎం.ఆర్.ఖాన్, రీజెన్సీ కార్మికనేత కె.వి.వి.సత్యన్నారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్‌డే

యానాం పబ్లిక్ స్కూల్‌లోని సిఎస్ఎస్ విభాగం జాతీయ సైన్స్‌డేను ఘనంగా నిర్వహించింది. సర్ సి.వి.రామన్ జీవిత విశేషాలపై క్విజ్ పోటీలను నిర్వహించగా ఐశ్వర్య(9వ తరగతి), డి.కిషోర్(7వ తరగతి) బృందాలు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయిని కామిశెట్టి సావిత్రి అండాళ్ పర్యవేక్షణలో ప్రతినిధి ఆనాల వీరభద్రరావు నిర్వహించారు. యానాం విద్యాశాఖ నిర్వహించిన పోటీలలో ఎ.మానస(5వ తరగతి), ఎం.కావ్య(8వ తరగతి), వ్యాసరచనలో ఎ.కీర్తన(7వ తరగతి), ఎన్.ఆకాంక్ష(7వ తరగతి) తదితరులు బహుమతులు సాధించారు.

—న్యూస్‌టుడే, యానాం

వార్త

2 9 FEB 2012

# సిల్క్ గేమ్స్ ప్రతిపాదన రద్దు

## రూ.10లక్షల దేవస్థాన ఆదాయానికి గండి

యానాం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

యానాంలో వేంచేసియున్న అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా వచ్చేనెల 4వ తేదీ నుండి 5రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన సిల్క్ గేమ్స్‌ను లా అండ్ అడర్ పేరిట ఆ ప్రతిపాదనను ఆకస్మికంగా రద్దు చేయడంతో ఈ పరిణామం కాస్త అటు వ్యాపారంలోను, ఇటు దేవస్థాన కమిటీలోను తీవ్ర నిరసను కలిగించిందంటున్నారు. ఉత్సవాల విజయవంతానికి ప్రభుత్వ పాలనా యంత్రాంగం తరుపున దేవస్థానం కమిటీ సహకరించదానికి ఇటీవల నిర్వహించిన సమావేశంలో వేలాదిగా ప్రజలు ఉత్సవాలలో పాల్గొనేలా గతంలో ఎప్పటి మాదిరిగానే నిర్వహించే స్కిల్ గేమ్స్ నిర్వహించాలని సమావేశంలో ప్రతిపాదించగా దానికి పోలీస్‌శాఖ సైతం తమ సంసిద్ధతను వ్యక్తం చేయడంతో స్కిల్ గేమ్స్ నిర్వహణ పరంగా దేవస్థానం కమిటీ రూ.10లక్షలు ఆదాయం సమకూరగలదని కమిటీ యంత్రాంగం ఎంతగానో ఉబ్బితబ్బిబు పడుతున్న క్రమంలో తాజాగా పోలీస్‌శాఖ లా అండ్ అర్డర్ సమస్య తలెత్తగలదని సంబంధిత సమాచారాన్ని అందించడంతో ఈ పరిణామం కాస్త దేవస్థాన ఆశలపై నిలువున నీళ్ళు చల్లినట్లు అయింది. ఫలితంగా లా అండ్ అర్డర్ పేరిట స్కిల్ గేమ్స్ నిర్వహించరాదని దేవస్థానం కమిటికీ యంత్రాంగం సమాచారం పంపడంతో ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న దేవస్థానం కమిటీకి రూ.10లక్షలు ఆదాయం సమకూరగలదని ఆశించిన కమిటీకి స్కిల్ గేమ్స్ రద్దు ఉత్తర్వులతో యంత్రాంగం నిలువున డీలా పడింది.

## యానాం పబ్లిక్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో యానాం పబ్లిక్ స్కూల్‌కు చెందిన చిన్నారులు విశేష ప్రతిభను కనబరిచి అనేక బహుమతులు సాధించారని హెచ్ఎం కామిశెట్టి సావిత్రి అండాళ్ మంగళవారం తెలిపారు. యానాం విద్యాశాఖ నిర్వహించిన వివిధ పోటీలలో యానాం పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఎ.మానస, ఎం.కావ్య, ఎ.కీర్తన, ఎస్. ఆకాంక్ష, ఎం.కావ్య వి.ఐశ్వర్య, కీర్తన తదితరులు మొదటి స్థానాలలో నిలిచి బహుమతులు సాధించారని సావిత్రి తెలిపారు. సిఎస్ఎస్ యూనిట్ తరుపున నిర్వహించిన సివి రామన్ క్విజ్ పోటీలలో ఐశ్వర్య, డి.కిశోర్‌లు ప్రతిభావంతులుగా నిలిచారని పాఠశాల ప్రతినిధి ఆనాల వీరభద్రరావు తెలిపారు. విజేతలను సావిత్రి అండాళ్, చింత వెంకటరామయ్య, ఆనాల వీరభద్రరావు, పెనల అాబా ్రయి, పెనల మహేశ్వరి తదితరులు అభినందించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యాశాఖ యంత్రాంగం విద్యాశాఖాధికారి రాచర్ల డేవిడ్‌రాజ్ పర్యవేక్షణలో వివిధ అంశాలపై అన్ని పాఠశాలలకు చెందిన వందలాది మంది చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను ఎంపికచేసింది. శ్రీరామచంద్ర మిషన్ అఖిల భారతస్థాయిలో హిందీ విభాగంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పి.అలేఖ్య, డిఎస్‌డి భారతి, ఎస్‌విఎస్ మహాలక్ష్మి బహుమతులు సాధించారని వివేకనంద పబ్లిక్‌స్కూల్ కరస్పాండెంట్ శ్రీ కాకర్లపూడి రామచంద్రవర్మ, హెచ్ఎం కాపగంటి లక్ష్మిదేవిలు తెలిపారు.

యానాం వార్త

## కార్పొరేషన్ ప్రతిపాదనను విరమించుకోవాలి: ఫెడరేషన్ డిమాండ్

కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో లక్షలాది మంది విద్యుత్ వినియోగదారులకు అన్ని విధాల ఎంతో సమర్ధవంతంగా విశేష సేవలు అందిస్తున్న పుదుచ్చేరి విద్యుత్‌శాఖను ఒక కార్పొరేట్ బాడీగా రూపొందించి ఎలిసిడి ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్‌గాను పుదుచ్చేరి ఎలక్ట్రిసిటీ సప్లై లిమిటెడ్ సంస్థగాను కార్పొరేషన్ మాదిరిగా మార్చే ప్రతిపాదనను తెర మీదకు తీసుకురావడం ప్రజాభీష్టానికి విరుద్ధంగా ప్రతిపాధించడం ఎంతమాత్రం సమంజసంగా లేదని కార్పొరేషన్ ప్రతిపాదనను వెంటనే ఉప సంహరించుకొని ఎప్పటి మాదిరిగానే యథావిధిగా విద్యుత్ శాఖగానే కొనసాగించాలని పుదుచ్చేరి ఇంజనీర్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ ఉపాధ్యాక్షుడు బొజ్జ సత్యనారాయణ, బాబుజీ (బాబ్జి), కార్యదర్శి తోట వినోద్‌కుమార్ (వినోద్)ల పేరిట ప్రతిపాధిత కార్పొరేషన్ నిర్ణయాన్ని వ్యతిరేఖిస్తూ ఫెడరేషన్ తరుపున పది అభ్యంతరాలను సోధాహరణగా విశ్లేషణ్మాకంగా ప్రతిపాధిత కార్పొరేషన్ అమలు కారణంగా విద్యుత్ వినియోగదారులకు అన్ని ప్రాంతాలలో జరిగే కష్ట నష్టాల గురించి వివరిస్తూ ప్రతిపాదిత కార్పొరేషన్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామికి వినతిపత్రాలను అందజేశారు.

## భారత్ బంద్ ప్రభావం లేని యానాం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె ప్రభావం మాజీ మంత్రి ప్రతిపక్ష కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో మంగళవారం మచ్చుకైన కనిపించలేదు. సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల పేరిట పోస్టర్స్ విడుదల చేసి స్థానికంగా ప్రసారం చేసిన పిలుపునిచ్చే నాధుడు సైతం ఎక్కడ కానరాకపోవడంతో ఎక్కడ బంద్ ప్రభావం ఈసమెత్తుకైన కనిపించలేదు. బ్యాంకులు, అన్ని కార్యాలయాలు ఆర్టీసి బస్సులు సైతం యథావిధిగా పనిచేసాయి. ఇటీవల కార్మికులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన స్థానికంగా పలువురికి చెందిన వ్యాపార దుకాణాలు సైతం యాథావిధిగా పనిచేయడం విశేషం.

# అగ్ని ప్రమాద బాధితులకు బియ్యం పంపిణీ

యానాం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

వల్లం గ్రామంలో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు వ్యవస్థాపకునిగా గల అగ్ని కులక్షత్రియ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధులు మంగళవారం ఆగ్రామాన్ని సందర్శించి రూ.3.20లక్షలు విలువ చేసే బియ్యాన్ని పంపిణీ చేసింది. యానాంకు పొరుగున గల ఏ ప్రాంతంలోనైన సరే ఎవరికి ఎటువంటి ఆపద, అపాయం, నష్టం జరిగిన అక్కడిక్కడే అగ్ని కులక్షత్రియ సంక్షేమ సేవా సంఘం తరుపున బాధితులను ఆదుకునే ముందుకు వచ్చి యానాం ప్రజలు ఎంతో ఉదార స్వాభావులని చాటి చెబుతూ ఎన్నో సేవా కార్యక్రమాలను మల్లాడి కృష్ణారావు సారధ్యంలో నిర్వహిస్తూ వచ్చిన ఆ సంఘం యంత్రాంగం వల్లం అగ్ని ప్రమాద బాధితులను ఉడతాభక్తిగా తమ స్థాయిలో వాటిని అక్కున చేర్చుకునేల వెయ్యి కుటుంబాలకు 20 కేజీల చొప్పున బియ్యాన్ని మంగళవారం అందజేసి సేవతత్పరతకు నిలువెత్తు దర్పణంగా తమ సంఘం నిలిచిందని నిరూపించుకొని ఎన్నో సంఘాలకు మార్గదర్శకంగా నిలవడం పట్ల పలువురు సంఘం ప్రతినిధులను అభినందించారు. సంఘం అధ్యక్షుడు పేరు కృష్ణ, మల్లాడి శామ్యుల్, విష్ణుమూర్తి, సంఘ ప్రతినిధులు బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాక్షి

తేది : 29 FEB 2012

### యానాంలో కానరాని బంద్

యానాం : యానాంలో సార్వత్రిక సమ్మె ప్రభావం కనబడలేదు. ఇటీవల యానాంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో కార్మిక సంఘాల ఇచ్చిన బంద్ పిలుపుకు ఎవరూ స్పందించలేదు. యానాం పరిధిలో అధిక శాతం పరిశ్రమలు ఉన్నప్పటికీ ఏ పరిశ్రమలోనూ కార్మిక యూనియన్లు, ప్రజా సంఘాలు లేకపోవడంతో బంద్ ఊసే లేకుండా పోయింది. అంతేకాకుండా రీజెన్సీ ఘటన నేపథ్యంలో 144 సెక్షన్ అమలు ఉండడంతో కార్మిక నేతలు ఎవరూ బయటకు రాలేదు. వామపక్షలు ఎలాంటి నిరసన చేపట్ట లేదు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల పనిచేశాయి.

### పుదుచ్చేరి పయనమైన యానాం పరిరక్షణ సమితి

యానాం, న్యూస్‌లైన్ : యానాంలో గత నెల 27న చోటు చేసుకున్న సంఘటనలు, తరువాత జరిగిన పరిణామాలను పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్, సీఎం తదితరులను కలిసి వివరించేందుకు 20 మందితో కూడిన యానాం పరిరక్షణ సమితి బృందం మంగళవారం పుదుచ్చేరి పయనమై వెళ్లింది. ఎక్స్‌ప్రెషన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మద్దింశెట్టి జియ్యన్న ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వెలగా రాజేశ్వర రావు ఆధ్వర్యంలో యానాం పరిరక్షణ సమితి సభ్యులు సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో పుదుచ్చేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో మృతి చెందిన మురళీ మోహన్ కుటుంబానికి ₹ 25 లక్షలు, పోలీసు కాల్పులలో గాయపడిన వారికి ఒక్కొక్కరికి ₹ 10 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరతామన్నారు. అదేవిధంగా రీజెన్సీ సిరామిక్స్ పరిశ్రమ ప్రకటించిన లాకౌట్ చట్టవిరుద్ధమని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తెస్తామని చెప్పారు. వీటితో పాటు పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళతామన్నారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ ఇక్బాల్‌సింగ్, ముఖ్యమంత్రి ఎన్.రంగసామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సత్యవతి, ఐజీ జెకె శర్మ తదితరులను కలుస్తామన్నారు.

### భోజ్‌పురి చిత్ర షూటింగ్‌ను అడ్డుకున్న పోలీసులు

యానాం, న్యూస్‌లైన్: యానాంలో గత కొంత కాలంగా నిర్మాణం జరుపుకుంటున్న భోజ్‌పురి చిత్ర నిర్మాణాన్ని మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు. ఈ చిత్రానికి సంబంధించి పలు సన్నివేశాలను స్థానిక గాంధీ పార్క్ వద్ద తీసేందుకు చిత్ర దర్శకుడు గోసంగి సుబ్బారావు ఏర్పాట్లు చేశారు. నడిరోడ్డుపై మృతదేహాన్ని కాల్చే సన్నివేశాన్ని చిత్రీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎవరో పోలీసులకు సమాచారం అందించడంతో ఇన్‌చార్జ్ సీఐ కొండా వెంకటేశ్వరరావు, ఎస్సై పువ్వల వీరభద్రస్వామి, ఏఎస్సై శేరు నూకరాజు షూటింగ్ అడ్డుకున్నారు.

### 'ధూళిపూడి'కి పదోన్నతి

యానాం : స్థానిక సహకార శాఖలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ధూళిపూడి సత్యనారాయణకు పదోన్నతి లభించింది. పుదుచ్చేరి సహకార శాఖాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## కాకతీయ

29 FEB 2012

### కార్మికులకు అండగా ఉంటాం





యానాం, ఫిబ్రవరి 28 (టుడే న్యూస్): యానాంలో జనవరి 27వ తేదీన జరిగిన సంఘటనలకు సంబంధించి కార్మికులెవరు ఆందోళన చెందవద్దని, కార్మికులకు తాము అండగా ఉంటామని పలు ట్రేడ్ యూనియన్ల నాయకులు హామీ ఇచ్చారు. యానాం కార్మిక నేత మచ్చా మురళీమోహన్ సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జా తారకం, సిఐటియు ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు తదితర ట్రేడ్ యూనియన్ల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో మురళీమోహన్‌ను అన్యాయంగా చంపిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. లాకౌట్ ప్రకటించిన రీజెన్సీ కంపెనీని తిరి తెరవాలని వారు డిమాండ్ చేసారు. అంతేకాకుండా కార్మికులకు అండగా నిలవాల్సిన స్థానిక ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు యాజమాన్యాని అండగా ఉండటాన్ని కార్మిక నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కార్మిక నేత మృతికి నిరసిస్తూ బంద్ పాటిస్తున్నామని తెలిపారు. అనంతర బొజ్జా తారకం, డాక్టర్ మద్దింశెట్టి జియ్యన్న తదితరులు స్థానిక సబ్ జైలులో ఉన్న కార్మికులను కలిసి సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు

### ఆర్ఐటి ఉత్సవాలను నిర్వహించడం విచారకరం

యానాం, ఫిబ్రవరి 23 (టుడే న్యూస్): యానాంలో గత నెల 27వ తేదీన జరిగిన సంఘటనలో రీజెన్సీ వైస్‌ఛైర్మన్ కె.సి.చంద్రశే మృతి చెందారు..ఆయన మృతి చెంది నెల రోజులు గడవకముందే ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్సవాలు జరుపుకోవడం విచారకర ఎక్స్‌ప్రెషన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మద్దింశెట్టి జియ్యన్న అన్నారు. రీజెన్సీ కంపెనీ, ఆర్ఐటి కళాశాలల అభివృద్ధికి ఎంతో క్ష చేసిన వ్యక్తి మరణిస్తే ఆయనకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా యానాం ఘటనకు సంబంధించి 32మం కార్మికులకు పుదుచ్చేరి ట్రేడ్ యూనియన్ లీగల్ అడ్వయిజర్, సీనియర్ న్యాయవాది దేవానందం బెయిల్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారన్నా త్వరలోనే కార్మికులను బెయిల్‌పై విడుదల కానున్నారని తెలిపారు.

## జనస్పందన

### బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్

# పోటీలలో విశేష ప్రతిభ

యానాం ఫిబ్రవరి 28 (జనస్పందన విలేఖరి): తూర్పు గోదావరి జిల్లా బాడీ బిల్డింగు ఛాంపియన్ షిప్ పోటీలలో యానాంకు చెందిన నలుగురు విశేష ప్రతిభను కనబరిచి అనేక బహుమతులుసాధించారని యానాం స్పోర్ట్స్ & గేమ్స్ డెవలప్‌మెంట్ అథారిటీ అధ్యక్షులు పెండెం ప్రకాష్ తెలియజేసారు. జిల్లా స్థాయిలో కాకినాడలో జరిగిన ఛాంపియన్‌షిప్ పోటీలలో 75కేజీల విభాగంలో యానాంకు చెందిన కూనపురెడ్డి మురళీకృష్ణ 3స్థానం దక్కించు కున్నారు. యాళ్ల ప్రభాకర్, నంవతి లోవరాజు, పెమ్మాడి నరసింహం తమ ప్రతిభను చాటిచెప్పారని ప్రకాష్ తెలిపారు. యానాం ప్రతిష్ఠనుజిల్లా స్థాయిలో ఎంతోగానో ఇనుమడింపచేసిన విజేతలకుఅథారిటీ వ్యవస్థాపకుడు మల్లాడి కృష్ణారావు, సూర్యప్రకాష్ మరియుసభ్యులు అభినందించారు.

### అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి

యానాం, ఫిబ్రవరి 28 (న్యూస్ విజన్) : పల్లం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని యానాం ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మంగళవారం యానాం అగ్నికుల క్షత్రియ సంక్షేమ సేవా సంఘం అధ్వర్యంలో పలువురు నాయకులు బాధితులకు బియ్యాన్ని పంపిణీ చేసారు. ఒక్కొక్క కుటుంబానికి 20 కేజీల చొప్పున వెయ్యి బాధిత కుటుంబాలకు బియ్యాన్ని అందజేసారు.

**షూటింగ్ రేపిన కళకళం....** యానాం పాతమార్కెట్ సెంటర్‌లో మంగళవారం జరిగిన సినిమా షూటింగ్ స్థానికంగా కళకళం రేపింది. గత కొన్ని రోజులుగా యానాం పరిసర ప్రాంతాల్లో భోజ్‌పురి సినిమాను యానాం పరిసర ప్రాంతాల్లో చిత్రిస్తున్నారు. మంగళవారం యానాం పాత మార్కెట్ సెంటర్‌లో చిత్రానికి సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. నడిరోడ్డుపై శవాన్ని దహనం చేస్తూ చిత్రీకరిస్తున్న సన్నివేశాలను చూసి స్థానికులు కంగారుపడ్డారు. ఈ విషయం పోలీసులకు చేరడంతో షూటింగ్‌ను నిలిపివేసారు.

జన స్పందన
29 FEB 2012

# యానాంలో ఘనంగా టైలర్స్ డే





యానాం ఫిబ్రవరి 28 (జనస్పందన విలేఖరి): స్వర్గీయ విలయస్ హవే జన్మదినం పురస్కరించుకొని ఫిబ్రవరి 28వ తేదీన టైలర్స్ డేగా జరుపుకుంటున్నారు. అదేవిధంగా యానాంకు చెందిన శ్రీవిఘ్నేశ్వర టైలర్స్ కో ఆపరేటివ్ సొసైటి తమ 17 వ వార్షికోత్సవం టైలర్స్ డే నాడు చేసుకోవడం అలవాటు. మంగళవారం ఉదయం త్యాగరాయవీధిలో గల కమ్యూనిటీ హాలులో ఘనంగా జరిపారు. ఈ సంధర్భముగా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకే వెంకట్రావు, తిక్కిరెడ్డి సత్యానందం, నేమాల లక్ష్మినారాయణ, లక్ష్మణరావు, చిక్కం కృష్ణారావు, తదితరులు టైలర్స్‌ను ఉద్దేశించి ప్రసంగాలు చేస్తూ వారికి కొన్ని సూచనలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కాలాడి కన్న, వైస్ ప్రెసిడెంటు కొంకె శివప్రసాద్, డైరెక్టర్లు అమ్మిరాజు, సెక్రటరి గోపి, రాఘవ, అల్లు నాగేశ్వరరావు, మల్లాడి విష్ణు, తదితర టైలర్ సోదరులు పాల్గొన్నారు.

# సైన్స్ జాతీయ దినోత్సవం

యానాం ఫిబ్రవరి 28 (జనస్పందన విలేఖరి): యానాం పబ్లిక్ స్కూల్ నందు సైన్సు జాతీయ దినోత్సవం సి.ఎస్.ఎస్. యూనిట్ తరుపున ఘనంగా జరిగాయి. సి.వి.రామన్ జీవిత విశేషాలపై క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించగా 9వ తరగతి చదువుతున్న ఐశ్వర్య ప్రధమస్థానం, 7వ తరగతి చదువుతున్న డి.కిషోర్ ద్వితీయస్థానంలోను నిలిచారు. ప్రధానోపాధ్యాయురాలు కామిశెట్టి ఆండాల్ ఆధ్వర్యంలో స్కూల్ ప్రతినిధి ఆనాల వీరభద్రరావు తెలియజేసారు. యానాం విద్యాశాఖ వారు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులను ఎ.మానస, 5వ తరగతి, ఎం.కావ్య 8వ తరగతి, చిత్రలేఖనంలోను, ఎ.కీర్తన 7వ తరగతి వ్యాసరచనలోను, వక్తృత్వ పోటీలలోను గెలుపొందారు. క్విజ్ పోటీలలో ఎ.కీర్తన, ఎస్.అక్షయ, ఎం.కావ్య, వి.ఐశ్వర్య గెలుపొందారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు కామిశెట్టి ఆండాల్ , ఆనాల వీరభద్రరావు, చింతా వెంకటరామయ్య, మహేశ్వరి, పెసల తాతబ్బాయి గెలుపొందిన వారిని అభినందించారు.

# జి.ఎస్.నాయుడు కలిసిన యానాం నాయకులు

యానాం ఫిబ్రవరి 28 (జనస్పందన విలేఖరి): రీజెన్సీ విధ్వంసకర సంఘటనలో ఎంతోగానో నష్టపోయిన రీజెన్సీ యాజమాన్యం యానాం కార్మికులను దృష్టిలో ఉంచుకొని రీజెన్సీ పరిశ్రమలను తిరిగి తెరుచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని యానాం నాయకులు రీజెన్సీ యాజమాన్యాన్ని కోరారు. యానాం ప్రజల తరుపున చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు తన సానుభూతి ని తెలియచేసారు. రీజెన్సీ పరిశ్రమను తిరిగి తెరిచి అందరిని ఆదుకోవాలని కోరడానికి ప్రత్యేకంగా వెల్లిన మల్లాడి కృష్ణారావు సారధ్యంలో నాయకులు రీజన్సీ చైర్మన్ నాయుడును ఈ విదంగా కోరారు. వీరు రీజెన్సీ చైర్మన్ నాయుడును, డా. సరోజిని నాయుడు, సత్యేంద్ర ప్రసాద్, బిందునాయుడు, రాజేశ్వరి లను కలిసినట్లు సమాచారం.

# అగ్ని భాధితులకు యానాం చేయూత

యానాం ఫిబ్రవరి 28 (జనస్పందన విలేఖరి): కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో జరిగిన భారీ అగ్ని ప్రమాధంలో నిస్సహాయులు అయిన అగ్ని భాధితులకు సుమారు వెయ్యిమందికి యానాం అగ్నికుల క్షత్రియ సేవా సంఘం తరుపున యానాం శాసనసభ్యులు మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు ఒక్కొ కుటుంబానికి 25 కేజీల చొప్పున 250 క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేసారు.

## సమ్మె ప్రభావం

# కొని రాని యానాం

యానాం ఫిబ్రవరి 28 (జనస్పందన విలేఖరి): దేశవ్యాప్తంగా పలు కార్మిక సంఘాలు పిలుపు మేరకు పూర్తిస్థాయిలో జరిగిన సార్వత్రిక సమ్మె ప్రభావం యానాంలో కాన రాలేదు. యానాంకు గుండెకాయ అయిన రీజెన్సీ సిరామిక్స్ లిమిటెడ్ యాజమాన్యం లాక్అవుట్ ప్రకటించడంతో అందులో పనిచేసే సుమారు 2 వేల మంది వేరువేరు ప్రదేశాలకు వెల్లిపోవడంతోను, మిగిలిన పరిశ్రమలు యానాంకు దూరంగా దరియాలతిప్ప ప్రాంతంలో ఉండటంతోను, అంతేకాకుండ రీజెన్సీ పని చేస్తున్న చాలామందిని అరెస్ట్ చేసినందువల్ల , మిగిలిన పరిశ్రమల లోని నాయకులు సమ్మెకు పిలుపునివ్వలేదు. కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా కిమ్మనుకుండా వ్యవహరించారు. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు యధావిధిగా పనిచేసాయి. ఉద్యోగస్తులు యధావిధిగా విధులకు హాజరయ్యారు. యానంలోని వ్యాపారస్తులు అందరూ తమ వ్యాపారాలను నిరాటంకంగా చేసుకున్నారు. మంగళవారం సంతం మూలంగా పొరుగూరు నుండి వచ్చే ప్రజలకు ఏ ఆటంకము కలుగకుండా బస్సులు, ఆటోలు యధావిధిగా జరిగాయి.